# గ్రేటర్‌లో మోస్తరు వర్షాలు..!

గ్రేటర్‌లో రెండు రోజులుగా వానలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో గురువారం ఉదయం నగరంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. రాత్రి 7గంటల వరకు లంగర్‌హౌస్‌లో 3.0 సెం.మీలు, కార్వాన్‌లో 2.35 సెం.మీలు, ఆసిఫ్‌నగర్‌లోని అల్లబండలో 2.28 సెం.మీలు, కిషన్‌బాగ్‌లో 2.15 సెం.మీలు, పాతబస్తీ దూద్‌బౌలిలో 1.83 సెం.మీలు, జియాగూడ, షేక్‌పేట, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో 1.50 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. ఆవర్తనం, ద్రోణి ప్రభావం కొనసాగుతుండడంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 35.6, కనిష్ఠం 22.8 డిగ్రీలు, గాలిలో తేమ 43శాతంగా నమోదైనట్లు వివరించారు.


తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 16-05-2025 పేజీ :-20


# నకిలీ వీసాల ముఠా గుట్టురట్టు

శంషాబాద్ రూరల్, మే 15 : నకిలీ వీసాలు తయారు చేసి.. కువైట్‌కు పంపిస్తున్న ముఠా పట్టుబడింది. గురువారం శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ వివరాలు వెల్లడించారు. నకిలీ వీసాలతో ఎనిమిది మంది మహిళలు కువైట్ వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు రాగా, అనుమానం వచ్చి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో చిలుకూరి బాలాజీ, శివకుమార్ అనే ఏజెంట్లు వీరికి నకిలీ వీసాలు ఇచ్చినట్లు తేలింది. అవుట్ పోస్టు..ఎస్‌వోటీ పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన రామంజనేయులు, పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన చిలుకూరి బాలాజీ, అన్నమయ్య జిల్లా చెందిన శివకుమార్, కడప జిల్లాకు చెందిన గోపాల్ ముఠా సభ్యులుగా ఏర్పడినట్లు గుర్తించారు. పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన చదువురాని వారితో పాటు పేద వర్గాలకు చెందిన వారిని గుర్తింపు గల్ఫ్ దేశాలకు వెళితే అధిక డబ్బులు వస్తాయని ఆశచూపుతున్నారు. నకిలీ వీసాలు తయారు చేయడంతో పాటు వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నట్లు తేలింది. చిలుకూరు బాలాజీ, సంకర శివకుమార్‌ను రిమాండ్‌కు తరలించగా, మిగతా వారిని కోసం గాలిస్తున్నారు. నిందితుల నుంచి ట్యాంపర్డ్ పాస్‌పోర్టులు 14, గల్ఫ్‌దేశాల వీసాలు 14, శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి మస్కట్ వెళ్లే టికెట్లు వంటివి స్వాధీనం చేసుకున్నారు.



# మెట్రో బాదుడు..

- రేపటి నుంచి అమల్లోకి..
- సామాన్యుడికి భారమన్న అభిప్రాయం
- సర్కారు పునరాలోచన చేయాలని విజ్ఞప్తి
- చార్జీల పెంపును వ్యతిరేకించిన సీపీఎం

మెట్రో ప్రయాణికులకు హెచ్ఎంఆర్ షాకిచ్చింది. అనుకున్నట్లుగానే టికెట్ రేట్లను పెంచింది. శనివారం నుంచి కొత్త చార్జీలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. అప్పులను సాకుగా చూపుతూ ఆర్థికంగా నిలబడేందుకే టికెట్ ధరలు పెంచాల్సి వస్తున్నదన్న వివరణ ఇచ్చింది. కనిష్ఠంగా ప్రస్తుతం రూ. 10 ఉన్న టికెట్ ధర రూ.12 అవుతుండగా, గరిష్ఠం రూ. 60 నుంచి రూ. 75కి చేరనున్నది. ఈ లెక్కన సగటున ప్రతి టికెట్‌పై 20 శాతం ధరలను పెంచుతున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొంది. పెరిగిన ధరల ప్రకారం ఎల్బీనగర్ నుంచి విక్టోరియా మెమోరియల్ ప్రస్తుతం రూ. 10 ఉంటే పెరిగిన ధరతో రూ. 12. అమీర్‌పేట నుంచి ఎల్బీనగర్ వెళ్లేందుకు రూ. 45 ఉండగా, తాజాగా రూ. 50 కానున్నది. కొత్త చార్జీలు శనివారం నుంచి అమల్లోకి రానున్నాయి.

2లో

# ప్రియురాలి భర్త గుండెల్లో కత్తితో పొడిచి హత్య

ఎనిమిదేండ్ల తర్వాత పథకం అమలు..

ప్రధాన నిందితుడు అరెస్ట్..



2లో

కేపీహెచ్‌బీ కాలనీ, మే 15: ఓ యువతిని వన్‌సైడ్ లవ్ చేశాడు పెళ్లి చేసుకునేందుకు ఆమె తల్లిదండ్రులను బంధువులతో అడిగించాడు.. వారు నిరాకరించి.. యువతికి ఆరో యువకుడితో పెండ్లి జరిపించారు. దీనిపై కక్షపెంచుకున్న లవర్.. 8 ఏండ్ల తర్వాత ప్రియురాలి భర్త గుండెల్లో కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు చివరికి పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు. కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ హత్యకేసు వివరాలను గురువా రం బాలానగర్ డీసీపీ సురేశ్ కుమార్, ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి వెల్లడించారు. ఏపీ, కాకినాడకు చెందిన పంపేన అయ్యప్ప స్వామి అలియాస్ పవన్ (27) 9వ తరగతి చదివాడు.

## రాష్ట్ర సరిహద్దు లో వ్యవసాయ శాఖ తనిఖీలు :

**కొడంగల్ మే 15 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు కొడంగల్ మండలం , రావులపల్లి గ్రామంలోని చెక్ పోస్ట్ , కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాల నుంచి రాష్ట్రంలో అమ్మకానికి తీసుకొచ్చిన వడ్ల ట్రాక్టర్ , బొలెరో తదితర వాహనాలను బోర్డర్ చెక్పోస్ట్ లో తనిఖీ చేస్తున్న క్రమంలో పట్టుకోవడం జరిగిందని . పలు వాహనాలలో తరలిస్తున్న సుమారు 500 బస్తాల వడ్లకు సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపకపోవడం తో ఆ వడ్లను అక్రమంగా తరలిస్తున్నట్టు గా ప్రాథమికంగా నిర్ధారణ చేసుకొని , తిరిగి కర్ణాటక రాష్ట్రం కి పంపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్ర గ్రామాల రైతులకు చెందిన. రైతులకు తమ వడ్లు తీసుకొని రావద్దు అని సూచించడం జరిగిందని ఒకవేళ దొంగ చాటున తెలంగాణ రాష్ట్రంలోకి ధాన్యం తీసుకువస్తే తెలంగాణ ప్రభుత్వం నిబంధనల మేరకు కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కర్ణాటక తెలంగాణ సరిహద్దు గ్రామాల రైతులకు హెచ్చరించారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి శాలువాతో సత్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్:

**కొడంగల్ నీ 15 ప్రజా జ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు గురువారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కోడంగల్ కు విచ్చేసిన సందర్భంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి సత్కరించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**పరిగి, మే 15 : (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ రావు గురువారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా పరిగి కు విచ్చేసిన సందర్భంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్నగారి పరుశురాం రెడ్డి తో కలిసి వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు కు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా అధికారులు పని చేయాలి



- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

**వికారాబాద్ ప్రతినిధి, మే 15(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు అయ్యే విధంగా అధికారులు పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ శాఖల పనితీరు, చేపట్టాల్సిన వివిధ అంశాలపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్.చౌహాన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులనుద్దేశించి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి వారికి అందేలా అధికారులు పనిచేయాలన్నారు. ఒక్క శాతం ఉన్న ఉద్యోగులుగా మనం 99 శాతం ఉన్న ప్రజలకు సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. రైతులు సన్న రకం బియ్యాన్ని పండించే విధంగా ప్రోత్సహించాలని తెలుపుతూ, సన్న బియ్యం పండించే వారికి అదనంగా 500 రూపాయలు బోనస్ ఇవ్వడంతో పాటు అన్ని కుటుంబాలకు పోషక ఆహారాన్ని అందించే లక్ష్యంగా చౌక ధర దుకాణంల ద్వారా సన్న బియ్యాన్ని ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారు. రాజీవ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఉపాధి కలిగేలా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. రైతు భరోసా, రుణమాఫీ పథకం వివరాలను ప్రధాన కార్యదర్శి సంబంధిత శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అదే విధంగా విద్యార్థుల్లో మానసిక వికాసాన్ని పెంపొందేవిధంగా అధికారులు కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా పారిశుధ్య వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వ కార్యదర్శి అధికారులకు సూచించారు. ప్రభుత్వం రెవిన్యూ సమస్యలు పరిష్కరించే దిశగా భూ భారతి చట్టం ద్వారా వెసులుబాటు కల్పించిందని, ప్రజల సమస్యల పరిష్కార దిశగా అధికారులు అంకితభావంతో పని చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


## మెట్రో బాదుడు..

చార్జీలు పెంచాలని ఫేర్ ఫిక్సేషన్ కమిటీ 2023 జనవరి 25న అప్పటి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. అయితే టికెట్ ధరలను పెంచే ఉద్దేశమే లేదని కాంగ్రెస్ సర్కారు చెబుతూనే.. ఆ పాత నివేదిక ఆధారంగానే రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. మెట్రో ధరల పెరుగుదలపై ప్రయాణికులు తీవ్రంగా స్పందిస్తుండగా%ౌ% స్టేషన్ పరిసరాల్లో ఉచిత టాయిలెట్లు, పరిశుభ్రత పాటించాలంటూ వ్యాఖ్యానిస్తున్నారు. మెట్రో టికెట్ ధరలను పెంచడంపై సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. 'సామాన్యుడికి మెట్రో ప్రయాణం మరింత భారం కానున్నది. ఎల్ అండ్ టీ సంస్థకు వచ్చే నష్టాలకు, ఆ సంస్థ నిర్వాహణ వైఫల్యమే, 50శాతం రియల్ ఎస్టేట్ ద్వారా రావాల్సిన ఆదాయాన్ని సర్దుబాటు చేసుకోకపోవడంతోనే ఇప్పుడు టికెట్ల ధరలకు కారణమైంది'.. అని ఆ పార్టీ మండిపడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆమోదం లేకుండా చార్జీలను ఎలా పెంచారంటూ, ఈ అంశంలో రాష్ట్ర సర్కారు పునరాలోచన చేసి సామాన్యుడిపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ సీపీఎం కార్యదర్శి వెంకటేశ్ పేర్కొన్నారు.



## ప్రియురాలి భర్త గుండెల్లో కత్తితో పొడిచి హత్య

చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో మేనత్త ఇంటిదగ్గర పెరిగాడు. ఈ సమయంలో శ్రావణి సంధ్య అనే అమ్మాయి ని వన్సైడ్ లవ్ చేశాడు. పెళ్లి చేసుకుంటానని ఆమె తల్లిదండ్రులను బంధువులతో అడిగిపించాడు. అతని చెడు ప్రవర్తన కా రణంగా అతనికి ఇచ్చి పెళ్లి చేయడానికి తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. కొద్ది రోజులకు రాజమండ్రి దగ్గరలోని కోరుకొండ మండలం, ములగాడు గ్రామానికి చెం దిన కాళ్ల వెంకటరమణ(32)కు శ్రావణ సంధ్యను ఇచ్చి వివాహం జరిపించారు. ఈ కుటుంబం కేపీహెచ్బీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భగత్సింగ్ నగర్ ఫేస్-1లో నివాసం ఉంటున్నారు. కాగా ..ఇటీవల తన సోదరితో కలిసి శ్రావణి సంధ్య రాజమండ్రికి వెళ్లగా%ౌ%అక్కడ పవన్కు కనిపించింది. ఏలాగైనా అమ్మాయిని దక్కించుకోవాలంటే ఆమె భర్తను చంపాలని ప్రణాళిక సిద్ధం చేసుకుని.. కేపీహెచ్బీకాలనీలో యువతి నివసించే ఇంటికి సమీపంలోకి మకాం మార్చాడు. తరచుగా వెంకటరమణ ఇంటి పరిసర ప్రాంతాల్లో తిరుగు తూ%ౌ% ఇబ్బంది పెట్టేవాడు. ఇంటి ముం దు బైక్ పార్క్ చేయడం, అడిగితే దుర్భాషలాడడం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 10న అర్ధరాత్రి%ౌ% వెంకటరమణ తన తోటి అల్లుడు దుర్గాప్రసాద్ ఇంట్లో బంధువులతో కలిసి ఉండగా%ౌ% పవన్ వచ్చి గొడవ మొదలు పెట్టాడు. పవన్తో స్నేహితులైన గుప్పల శివరామకృష్ణ (20), రాజమహేంద్రవరం అనిల్ (19), నంబిగారి సాయికుమార్ (20), మరో బాలుడు ఉన్నారు. ఈ క్రమంలో వెంకటరమణతో వాగ్వాదానికి దిగిన పవన్.. తన వెంట తెచ్చుకున్న కత్తితో అతని గుండెల్లో పొడిచాడు. కొద్ది క్షణాల్లోని వెంకటరమణ కన్నుమూశాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. మరునాడు నిందితులైన గుబ్బల శివరామకృష్ణ , అనిల్, సాయికుమార్, మరో బాలుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. పరారీలో పవన్ను గురువారం అరెస్ట్చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసును ఛేదించిన పోలీసులు బృందాన్ని డీసీపీ అభినందించారు.




## సీబీఎస్ఈ టెన్త్, గ్రేడ్ 12 లో ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ప్రభంజనం

హైదరాబాద్, మే 15 (ప్రజా జ్యోతి): సీబీఎస్ఈ టెన్త్, గ్రేడ్ 12 లో ఫీనిక్స్ గ్రీన్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ నూరు శాతం ఫలితాలు సాధించినట్టు ఫీనిక్స్ గ్రీన్స్ కోకాపేట్ ప్రిన్సిపాల్ అంజు శర్మ చెప్పారు. ఈ సాధన విద్యా నైపుణ్యం, సంపూర్ణ అభివృద్ధి మరియు భవిష్యత్-సిద్ధంగా ఉన్న అభ్యాసకులను పెంపొందించడానికి పాఠశాల యొక్క అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఫీనిక్స్ గ్రీన్స్ యొక్క విద్యా విధానం మేధో లోతును వ్యక్తిగత వృద్ధితో మిళితం చేస్తుందన్నారు. గ్రేడ్ 10 నుండి 40 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ సాధించగా, గ్రేడ్ 12 స్ట్రీమ్స్ ఆఫ్ సైన్స్, కామర్స్ మరియు హ్యూమానిటీస్ యొక్క ప్రతి టాపర్ 90 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించారన్నారు. కోకపేట్ ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ 2024-25 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ గ్రేడ్ 10, 12 బోర్డు పరీక్షలలో 100 శాతం ఫలితాలతో అసాధారణమైన విజయాన్ని జరుపుకుంటుందని చెప్పారు.

## తెలంగాణ మహిళలతో కాళ్లు కడిగిస్తారా?

- సమ్మక్క సారాలమ్మ రుద్రమదేవి పుట్టిన గడ్డపై మహిళలకు అవమానం
- సీఎం రేవంత్ రెడ్డి మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలి
- బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్



చేవెళ్ల మే 15(ప్రజా జ్యోతి):రుద్రమదేవి, సమ్మక్క సారాలక్క వీరవనితలు పుట్టిన నెలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ... అందాల పోటీలకు వచ్చిన మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లను మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం దుర్మార్గమైన, అవమానకరమైన హీనమైన చర్య అని అన్నారు.తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలోని మహిళలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడుస్తుంటే, విదేశీ అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క, సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు.

## బోయినపల్లి మార్కెట్ యార్డ్ లో నిరుపయోగానంగా సెక్యూరిటీ కార్యాలయం

ప్రసికింద్రాబాద్ / కంటోన్మెంట్ . మే . 15 ( ప్రజా జ్యోతి ): బోయినపల్లి మార్కెట్ యార్డ్ కు వచ్చి పోయే వివిధ జిల్లాలు రాష్ట్రాలకు చెందిన వాహనాల వివరాలను నమోదు చేసుకుంటూ వివరాలను రిజిస్టర్ లో పొందుపరిచే ప్రధాన ద్వారం వద్ద సెక్యూరిటీ గార్డ్ కార్యాలయం గది లో చెత్త చెదారం పేరుకుపోయి నిరాదరణకు గురైంది , యార్డ్ కు ప్రతి రోజు వందలాదిగా వాహనాలు వివిధ రకాల కూరగాయలు తీసుకుపోతుంటాయి ఆ వాహనాల వివరాలను రిజిస్టర్ లో పొందుపరిచినట్లైతే ప్రతి రోజు ఎక్కడ నుండి ఎన్ని వాహనాలు వస్తూపోతుంటాయో తెలుస్తుంది అంతేకాకుండా ఏమైనా అసాంఘిక చర్యాలకు పాలుపడే వాహనాల వివరాలు ఈక్కడ లభించేవిధానాగ్ ఉంటాయి , అయితే మార్కెట్ యార్డ్ కు ఎన్ని వాహనాలు వస్తుంటాయి అనే వాటికీ రసీదులు తీసుకునేవారు దీంతో మార్కెట్ యార్డ్ వచ్చే ఆదాయం ఎంతో తెలుస్తుండేది కాగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రక్రియ ఆగిపోవడం తో మార్కెట్ యార్డ్ కు ప్రభుత్వా ఆదాయానికి గండి పడుతున్నది, యార్డ్ ప్రధాన ద్వారం వద్ద ఎంతో విలువైన సెక్యూరిటీ గార్డ్ కార్యాలయం కేవలం కొంతమంది నిర్లక్ష్యం తోపాటు వ్యాపారస్తుల ధనార్జన కోసం మార్కెట్ యార్డ్ కు ఈ కార్యాలయం దిష్టి బొమ్మల తయారైంది . ఇప్పటికైనా మార్కెట్ యార్డ్ ఆదాయం సెక్యూరిటీ కి ఉపయోగపడే ఈ కార్యాలయాన్ని ఉపయోగం లోకి తీసుకువస్తారేమోనని రైతులు వ్యాపారస్తులు ఎదురుచూస్తున్నారు .




## మహాకాళి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నప్రభాకర్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 15 (ప్రజా జ్యోతి): రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి దేవస్థానంలో ఆయన సతీ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త సూరిటి కామేశ్వర్ ముదిరాజ్ లు వారిని మేళతాళాల నడుమ స్వాగతం పలుకగా ఆలయ అర్చకులు వారిని వేదాశిర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు.



## ప్రజలను పత్రికలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నేతలు

### బిఆర్ఎస్ పార్టీ నేతల తీరుపై మండిపడ్డ కార్పొరేటర్ కొప్పుల

అబ్దుల్లాపూర్ మెట్టు మే15 (ప్రజాజ్యోతి) : తాను ఏ కార్యక్రమంలో పాల్గొన్న దానికి రాజకీయ రంగు పులిమి అటు ప్రజలను ఇటు పత్రికలను తప్పుదోవ పట్టిస్తున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నేతల తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ మనసురాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్ కాలనీలో బుధవారం మంచి రోజు ఉండడంతో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీ హాల్ ప్రవేశ కార్యక్రమానికి తనను ఆహ్వానించడం జరిగిందన్నారు.కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు 2 లక్షల రూపాయల సొంత నిధులను వెచ్చించి కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు.గత నెలలో మంత్రి శ్రీధర్ బాబు సహారా రోడ్డులో వివేకానంద విగ్రహం వద్ద అనిత నగర్ కాలనీ కి సంబంధించిన కమ్యూనిటీ హాల్ తోపాటు ఓపెన్ జిమ్ ప్రారంభించడం జరిగిందని కొప్పుల గుర్తు చేశారు. ఈ క్రమంలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొనగా దానిని కూడా టిఆర్ఎస్ పార్టీ నేతలు రాజకీయం చేస్తున్నారన్నారు.నేటి నుండి జిహెచ్ఎంసి అధికారికంగా ఆహ్వానించిన కార్యక్రమాలలో మాత్రమే ఎల్బీనగర్ దేవి రెడ్డి సుధీర్ రెడ్డి తో కలిసి పాల్గొనడం జరుగుతుందని, లేని ఎడల మీ ప్రోటోకాల్ ప్రకారం మీరు వెళ్ళండి, మా ప్రోటోకాల్ ప్రకారం మేం వెళతాం అన్నారు.ఇటీవల జడ్జెస్ కాలనీ, హిమపురి కాలనీల్లో చోటు చేసుకున్న సంఘటనలో కాలనీవాసులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమి అని తప్పుడు ఆరోపణలు చేస్తూ కాలనీవాసులు చెప్పిన విషయం ఒకటి కాగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి పంపించిన వార్త మరొకటి అనే విషయం కాలనీవాసుల సమక్షంలోనే బయటపడిందన్నారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తూ అటు ప్రజలను ఇటు పత్రికలను బిఆర్ఎస్ పార్టీ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఇప్పటికైనా వారు తమ తీరును మార్చుకోవాలని సూచించారు.





# నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు.:ఎమ్మెల్యే శ్రీగణేష్..

**సికింద్రాబాద్/ కంటోన్మెంట్ మే. 15 (ప్రజా జ్యోతి):** యోజకవర్గ పరిధిలోని వార్డు 8 కలాసిగూడ లో కంటోన్మెంట్ హాస్పిటల్ నుండి ప్రభుత్వ టాయిలెట్ కాంప్లెక్స్ వరకు సీసీ రోడ్డు వేయడానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 32 లక్షల రూపాయలను కేటాయించి గురువారం కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ముందుంటానని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తానని చెప్పారని, రాజకీయాలకతీతంగా అందరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని, కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని చెప్పారు. ఈ పనుల ప్రారంభోత్సవంలో బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ్, యువజన కాంగ్రెస్ నాయకులు అరవింద్, నాయకులు ప్రేమ్ కిరణ్, ముఖేష్, హయత్ ఖాన్, శ్రీనివాస్, అల్లం ఖాన్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

# క్రీడా కార్మికులతో జనరల్ బాడీ సమావేశం

**యాచారం, మే 15 (ప్రజాజ్యోతి):** కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గున్గల్ వ్యవసాయ పరిశోధన కేంద్రం కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. 2025 - 2026 బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు విధిస్తూనే సామాజిక సంక్షేమాన్ని విస్మరిస్తూ ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ వంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోవడంలేదని అన్నారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తీసుకొస్తుందని అన్నారు. వీటన్నిటి నేపథ్యంలో మే 20న జరిగే సమ్మెకు కార్మిక కర్షకులు అన్ని వర్గాల ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, క్రీడ యూనియన్ నాయకులు, కార్మికులు ఉన్నారు.

# ఉత్తమ ర్యాంకు సాధించిన 114 మంది విద్యార్థులకు ఘన సన్మానం






**భావితరాలకు దిక్సూచి మీరే**

**కార్పొరేట్ స్థాయి ర్యాంకులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 15:** ఉత్తమ ర్యాంకు సాధించిన 114 మంది విద్యార్థులకు ఘన సన్మానం భావితరాలకు దిక్సూచి కార్పొరేట్ స్థాయి ర్యాంకులు సాధించిన ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు ఘన సన్మానం మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాల కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం ఉచిత ప్రత్యేక కోచింగ్ అందించాం ఉచిత కోచింగ్ తీసుకున్న ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు సంవత్సర కాలం పాటు నేను కలలు కన్నాయి ఫలించాయని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలు చదువుతున్న విద్యార్థులతో పోటీపడి మంచిర్యాంకులు సాధించారని నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు విద్యార్థులు సాధించిన ఈ ర్యాంకులతో వారి తల్లిదండ్రుల గుండెల్లో సంతోషం కనిపించిందని వారు తెలిపారు మరింత ప్రోత్సాహం ఇస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన తెలిపారు ఈ మార్పు ఇలాగే కొనసాగించాలని మన పాలమూరు యూనివర్సిటీలో ప్రారంభం కానున్న నూతన ఇంజనీరింగ్ కాలేజీలో చదవాలన్నది నా ఆశయం అని తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ విద్య ఒకటే శాశ్వతమైనది అని వారు తెలిపారు

# సీసీ రోడ్డు వేశారు.. మట్టిపోయడం మరిచారు

**చేవెళ్ల మే 15 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బస్టాండ్ నుంచి చేవెళ్ల గ్రామానికి వెళ్లే దారిలో ఇటీవల రెండు విడతలుగా సిసి రోడ్డును వేశారు. మొదటి విడతగా సినిమా టాకీస్ నుంచి గ్రామం వరకు వేశారు. అదేవిధంగా రెండో విడతగా సినిమా టాకీస్ నుంచి బస్టాండ్ వరకు వేసిన సిసి రోడ్డుకు ఇరువైపులా మట్టిని వేయకపోవడంతో చాలా రోజులుగా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్టర్లు సిసి రోడ్డును వేసి మట్టి పోయడం మర్చిపోవడంతో ఇబ్బందులు ఎక్కువగా అయ్యాయి. ఇప్పటికైనా కాంట్రాక్టర్ ఇరువైపులా మట్టిని వేసి ఇబ్బందులు లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రతి గురువారం సంత ఉండడంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుకాణాలకు వచ్చే కొనుగోలుదారులు వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నిలుపుతున్నారని దానివల్ల ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని స్థానికులు తెలిపారు. కొన్నిచోట్ల దుకాణదారులే తమ షాపుల దుకాణాల ముందు మట్టిని పోసుకున్నారని కాంట్రాక్ట్ చేపట్టిన వారు మట్టిని వేయడం మరిచారన్నారు. రోడ్డుకు ఇరువైపులా మట్టి పోస్తే వాహనదారులు పెట్టుకుంటారని ట్రాఫిక్ సమస్య గ్రామస్తులు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలను పట్టించుకోలేదు**

**నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి**

**కల్వకుర్తి మే 15(ప్రజాజ్యోతి):** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు... ఈ నెల 18 అచ్చంపేట నియోజక వర్గంలో మన్ననూర్ రానున్నారని తెలిపారు. సీఎం మన్ననూరులో గిరి సౌర జల వికాస్ పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ఐదు లక్షల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాలకు 6000కోట్లతో జూన్ రెండవ తేదీన లబ్ధిదారులందరికీ రాజీవ్ యువ వికాసం ద్వారా గ్రౌండింగ్ జరుగుతున్న వారందరికీ పోస్టింగ్ అందజేస్తామని పేర్కొన్నారు.సివిల్ స్కోర్ కు సంబంధం లేకుండా ఎంపిక జరుగుతుందని దానిపై లబ్ధిదారులకు ఇలాంటి సందేహా లు పెట్టుకోవద్దని తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేయలేదని, సీఎం



రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోని పేద ప్రజలందరికీ అందరికీ న్యాయం జరుగుతుందని సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు మానిటరింగ్ విజిలెన్స్ మెంబర్ జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పంటలు సాగు చేయొద్దనడం చట్ట వ్యతిరేకం

**యాచారం, :** ఫార్మాసిటీ భూ బాధిత రైతులకు పునరావాస చర్యలు చేపట్టకుండానే భూముల్లో వానాకాలం సీజన్ (2025) పంటలు సాగు చేయవద్దని సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వడంపై ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతులు మండిపడ్డారు. పునరావాస చర్యల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతుల అన్ని డిమాండ్లను నెరవేర్చక పోగా కనీసం ప్లాట్లు ఇస్తామని చెప్పి ప్లాట్లు ఏవి కేటాయించకుండా అధికారులు పలుమార్లు ఇచ్చిన హామీని విస్మరిస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇది ఇలా ఉండగా ఫార్మా గ్రామాల్లో వానాకాలం పంటలు వేయవద్దని నిబంధనలు పాటించకపోతే నేరం అవుతుందని కలెక్టర్ ఫోన్ ద్వారా మాత్రమే ఆదేశించారని ఆదేశాలు లిఖిత పూర్వకంగా ఉంటేనే చెల్లుబాటు అవుతుందని ఆదేశాలను విమర్శిస్తున్నారు. రైతుల్ని భయాందోళనకు గురిచేసి అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఆర్డర్ ప్రతులు ఏవి చూపకుండా రైతుల భూములకు ఫెన్సింగ్ పనులు చేపట్టారన్నారు. మరోవైపు ఫార్మాసిటీ నాలుగు గ్రామాల్లో భూ సేకరణ ద్వారా భూమిని స్వాధీనం చేసుకోవద్దని హైకోర్టు నుండి స్టే ఉండగా కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ఫెన్సింగ్ వేయడం కోర్టును ధిక్కరించడమే అని విమర్శిస్తున్నారు. కోర్టు ఆదేశాలని దిక్కరిస్తూ మరోసారి రైతులని వానకాలం పంటలు సాగు చేయొద్దని ఆదేశించడం చట్ట వ్యతిరేకమని కోర్టు ధిక్కారమని అన్నారు. వ్యవసాయ అధికారులు



ఆదేశాలు ఇవ్వటం చట్ట వ్యతిరేకమని "మేము ఇచ్చిన ఆదేశాలని పాటించక పోతే అది నేరం అవుతుంది" అనటం హాస్యాస్పదమన్నారు. తప్పుడు ఆదేశాలు ఇవ్వడం మానుకోవాలని వాట్సాప్ గ్రూపులో ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో కోర్టు ధిక్కార నేరం కింద చట్టం చర్యలు చేపట్టనుందని అన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ లో లీడర్షిప్ హెల్త్ కాన్ క్లేవ్

**ఘట్కేసర్,** మెడికవర్ హాస్పిటల్స్, డిజిటల్ హెచ్ఎర్ లీడర్షిప్ అకాడమీ సంయుక్తంగా లీడర్షిప్ హెల్త్ కాన్ క్లేవ్ ను హైటెక్ సిటీలోని మెడికవర్ హాస్పిటల్ బ్లూ ప్లానెట్ ఆడిటోరియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. 'హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్, సమ్మేళనం' అనే నేపథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్పిటల్ ల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ హెచ్.ఎర్.గణేష్ సోమిశెట్టి నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్స్ మహేష్ డెగ్లూరాకర్, రాంచందర్ మద్దెల గ్లోబల్ డా.దామోదర్, డా.సయ్యద్ రేష్మా, వినీషా జైస్వాల్, ఏజీఎం కార్పొరేట్ రిలేషన్స్ శైలజ కోట తదితరులు ముఖ్య ప్రసంగించారు. వెనకబడిన కార్పొరేట్ ఆరోగ్య వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా జరిగిన ఈ కాంక్లేవ్ లో ట్రామా కేర్, స్ట్రోక్ రెస్పాన్స్, రోబోటిక్ సర్జరీలు, వెల్నెస్ స్ట్రాటజీలపై చర్చించారు. ఉద్యోగుల



ఆరోగ్యాన్ని ప్రోత్సహించేలా సంస్థలు ముందుకు రావాలన్న పిలుపుతో ముగిసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ మార్కెటింగ్ ప్రాంతీయ అధిపతి అభిరాం రెడ్డి కార్పొరేట్ భాగస్వామ్యాలపై మాట్లాడారు.

# బీయూ4 ఎలక్ట్రిక్ విద్యుత్ ద్విచక్ర వాహనాల షోరూమ్ ప్రారంభం

**సికింద్రాబాద్** గుజరాత్ కేంద్రంగా ఉన్న ఎలక్ట్రిక్ వెహికల్ సంస్థ ద్వారా మార్కెట్ లో అందుబాటులో వున్నా బీయూ4 ఎలక్ట్రిక్ విద్యుత్ ద్విచక్ర వాహనాల షోరూమ్ సికింద్రాబాద్‌లోని కారా?నా లో ప్రత్యేక డీలర్‌షిప్, అవుట్‌లెట్ గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బీయూ4 ఆటో ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ, చైర్మన్ ఉర్విష్ షా ముఖ్య అతిథిగా ఫల్గుణి షోరూం ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి వందకు పైగా స్టోర్లను ప్రారంభించే లక్ష్యంతో ఉన్నామన్నారు. నెలకు ఐదు వేల యూనిట్ల విక్రయ లక్ష్యం తో ముందుకు పోతున్నామని అన్నారు . కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తుందని చెప్పారు. 2029-30 నాటికి 70 శాతం వరకు పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ అవుట్‌లెట్ దక్షిణాది విస్తరణలో కీలక మైలురాయి అన్నారు. ఈ ప్రాంతంలో వినియోగదారులకు ఉత్తమమైన అఫర్ లు కలదన్నారు. మా వాహనాలు పర్యావరణహితంగా ఉంటాయన్నారు. పెట్రోల్ వాహనాలు వాడుతున్న ప్రయాణికులు భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో మా వాహనాల వైపు ఆకర్షితులు అవుతారన్నారు. త్వరలో యూరాన్ మోటర్ బైక్‌ను మార్కెట్‌లోకి తీసుకురానున్నామన్నారు. ఈ వాహనాన్ని యాప్ ద్వారా మానిటర్ చేయవచ్చన్నారు. జియో-ఫెన్సింగ్ సౌకర్యం కూడా ఉందన్నారు. ప్రయాణ ఖర్చు కేవలం కిలోమీటరుకు 30 పైసలు మాత్రమేనన్నారు. వాహనాల కొనుగోలు దారులకు ఫైనాన్స్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కలవన్నారు.






# సమ్మెను విజయవంతం చేయండి..!

### జిల్లా అధ్యక్షులు బూస జంగయ్య

**నందిగామ,** ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక హక్కుల పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బూస జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడలు తీసుకొస్తుందని అన్నారు. కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని 28 వేలకు పెంచాలని అన్నారు సార్వత్రిక సమ్మెను రాష్ట్ర అధ్యక్షులు సురుగు ప్రభాకర్ తో గోడపత్రిక విడుదల సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు చెక్కులను పంపిణీ చేసిన కోట నీలిమ

**సికింద్రాబాద్** ఎఐసిసి మెంబర్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ జన్మదిన వేడుకలు రాంగోపాల్ పేట్ డివిజన్ లో గురువారం ఘనంగా జరిగింది. సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి హేమంత్ సింగ్ ఠాగూర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ పవన్ ఖేరా తో కలిసి కోట నీలిమ హాజరయ్యారు. రాంగోపాల్ పేట్ డివిజన్ కు చెందిన నిరుపేద మహిళలకు 2 వేల రూపాయల చొప్పున 15 మంది కి చెక్కులను పంపిణీ చేశారు. అంతకు మందు ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గుత్తా మనోహర్ రెడ్డి...పవన్ ఖేరా, కోట నీలిమ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏంపి సునీల్, వనమాల అనిల్ కుమార్, పంచముఖి హనుమాన్ దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాజ్ కుమార్, యాసిన్, డివిజన్ మహిళ అధ్యక్షురాలు శీలం జయ శ్రీ, నాగరాజు, రఘు, శ్రీకాంత్ చారి, సురేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘోర రోడ్డు ప్రమాదం

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 15:** ఇటిక్యాల ఎస్ ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం గురుదొడ్డి గ్రామానికి చెందిన హుస్సేన్ రెడ్డి తన భార్య తిమ్మమ్మ పిల్లలతో కలిసి హుస్సేన్ రెడ్డీ చెల్లెలి ఊరు వనపర్తి జిల్లా గంగారం గ్రామానికి వెళుతుండగా ఉదయం 5 గంటల సమయములో టి ఎస్ 33 8715 బైక్ మీద వెళుతుండగా మార్గమధ్యలో ఎన్ హెచ్ 44 హైవే జింకలపల్లి స్టేజి రోడ్డు మీద వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో పొద్దునే ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.దీనిలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుస్సేన్ రెడ్డికి,తన కుమారునికి తీవ్ర గాయాలు కాగా ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.భార్య తిమ్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. హుటాహుటిన హైవే అంబులెన్స్ లో గద్వాల ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఒక కొడుకు కూతురు ఉన్నారు. మృతురాలు అన్న దేవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ ఐ,వెంకటేష్ తెలపడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**కల్వకుర్తి మే15(ప్రజాజ్యోతి):** రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోళ్లలో వేగవంతం పెంచాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీను అన్నారు. గురువారం కల్వకుర్తి మండలం పంజు గుల, ముకురాల గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఎమ్మార్వో ఇబ్రహీంతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు చేరవేయాలని, అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తడవకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి, రైతులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి గిట్టుబాటు ధరను పొందాలని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాల వద్ద వస్తున్న ఇబ్బందులు సంచుల కొరత రవాణా తదితర అంశాలపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో వెంకటరెడ్డి, ఏఈఓ పాష, రైతులు ఉన్నారు.



# ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంటున్న సుందరీమణుల పిల్లల మర్రి పర్యటనకు సర్వం సిద్ధం





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి)మే 15:** మే 10 నుండి 31 వరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల నేపథ్యంలో మే 16న ప్రపంచ సుందరీమణులు మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యటన క్షేత్రాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. 22 దేశాల సుందరీమణులు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని చేరుకుంటున్న నేపథ్యంలో వారికి స్వాగతం పలకడం, పిల్లల మర్రిలో ఏర్పాటు చేసిన చారిత్రక కళాఖండాలు, శిల్ప కళలను తిలకించడం, దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్న మర్రి చెట్టు విశిష్టతలను సుందరీమణులకు వివరించేందుకు ఏర్పాట్లు , సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు పై సంబంధిత శాఖల అధికారులను దిశా నిర్దేశం చేశారు. ప్రపంచ సుందరీమణుల పిల్లల మర్రి పర్యటన అత్యంత ఆహ్లాదకరంగా సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ ప్రపంచ సుందరి మణుల పర్యటనకు వెయ్యి మంది పోలీస్ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అర్.డి. ఓ నవీన్,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్) అందాల పోటీలను వ్యతిరేకించండి.

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య. (ఐద్వా). ప్రాచీన భారతదేశంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉంది. "యత్ర నార్యస్తు పూజ్యంతే తత్ర రమంతే దేవతా " ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దైవత్వం కొలువై ఉంటుందని నానుడి. అలాంటి భారతదేశంలో భారత్ మాతాకీ జై అంటూనే మరోపక్క మహిళలను అంగడి సరుకు చేసి అవహేళన చేస్తున్నారు నేటి పాలకులు. "శ్రమైక జీవన సౌందర్యానికి ఖరీదు కట్టే షరాబు లేడోయ్" అన్నాడో మహాకవి. అందమంటే బయటికి కనబడే అవయవ, అంకెల అంగుళాలు కాదు. నలుపు, తెలుపు వర్ణం అంతకంటే కాదు. మరి ఈ అందాల పోటీలు ఎవరిని ఉద్ధరించడానికి, ఎవరి ఖజానాల పెంచడానికి. ప్రపంచంలోనే మహిళలు అత్యంత గొప్ప గౌరవాన్ని పొందేది ఒక్క భారతదేశంలోనే. ఇలాంటి దేశంలో అందాల పోటీలో నిర్వహించడం సిగ్గుచేటయిన విషయం. సరళీ కరణ నూతన ఆర్థిక విధానాల్లో వచ్చిన మార్పు మూలంగా ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రపంచ సుందరి పోటీ మిస్ వరల్డ్ 72వ ఆడిషన్ కు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం వేదిక కాబోతుంది. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం ఆధునికత ఉట్టిపడేలా ఈ కార్యక్రమం జరుపనున్నట్లు తెలంగాణ ప్రభుత్వం, టూరిజం శాఖ ముఖ్య కార్యదర్శి నిర్వాహకులు స్మిత సబర్వాల్ చెబుతున్నారు.ఐఅందాల పోటీలు అంటే (వర్ణం) తెలుపు, నలుపు, చామనచాయా రంగులు కాదు. కొలతలు అంతకంటే కాదు. అందం అంటే ఆత్మవిశ్వాసం, అందమంటే ఆత్మస్థైర్యం, అందమంటే చైతన్య%శీ%, అందమంటే అభ్యుదయం. కానీ పెట్టుబడిదారుల దృష్టిలో అందమంటే ఒక వ్యాపారం. భారత్ మాతాకు జై అంటున్నా ఆర్ఎస్ఎస్ బిజెపి మనువాదులు, మహిళా సాధికారత అంటున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం టూరిజం ముసుగులో మహిళల చైతన్యాన్ని మహిళల హక్కుల్ని కాలరాస్తూ అందాల ఆరబోతకు ఆదిత్యామిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అందచందాలతో వ్యాపారం చేస్తున్నాయి. సరళీకరణ ఆర్థిక విధానాల మూలంగా బడా బూర్జువా భూస్వామ్య నాయకత్వాన ఉన్న పెట్టుబడి దారి ప్రభుత్వాలు మహిళల్ని అత్యంత విలాసవంత వస్తువుగా కాదు కాదు విలాసవంతమైన సరుకుగా చూస్తున్నాయి. అందుకే మహిళలపై అత్యాచారాలు హత్యలు, దాడులు జరుగుతున్నాయి. అగ్గిపుల్ల, సబ్బు బిల్లా, కుక్కపిల్ల, ఆడపిల్ల కాదేది వ్యాపారానికి అనర్హం అన్నట్టుగా ప్రపంచీకరణ నేపథ్యంలో సరళీకరణ ఆర్థిక విధానాల మూలంగా ప్రతిదీ వినిమయ సరుకుగా మారిపోయింది. లావాపేక్షతో వ్యాపార వాణిజ్యాల విస్తరణ కోసం ప్రతిదీ సరుకుగా మలచి లబ్ధి పొందాలనేది పెట్టుబడిదారి వ్యవస్థ యొక్క ముఖ్య లక్షణం. సమాజాలు మారుతూ ఉన్నాయి. సమాజం మార్పులో స్త్రీ శక్తి, స్త్రీ శ్రమ, స్త్రీ స్థితి, స్త్రీ చైతన్యం ఆయా కాలాలలో మహిళలకు ఇచ్చే విలువను బట్టి సమాజం యొక్క స్థాయిని నిర్ధారించవచ్చు. గత చరిత్రను గనుక పరిశీలిస్తే ఆదిమ సమాజంలో కుటుంబం తెగలలో కేంద్ర బిందువు స్త్రీ. ఆ సమాజాన్ని మాతృ స్వామిక వ్యవస్థ అన్నారు. ఆ తర్వాత బానిస సమాజం రూపాంతరం చెంది భూస్వామ్య సమాజం మారేటప్పుడికి స్త్రీ యొక్క ప్రాధాన్యత తగ్గించి వ్యక్తిగత ఆస్తి మూలంగా పురుషాదిత్యాన్ని ముందుకు తీసుకువచ్చి మాతృస్వామికి వ్యవస్థను కాస్త పితృస్వామిక వ్యవస్థగా మార్చారు. పితృ స్వామికి వ్యవస్థలో మహిళలకు హక్కులను నిరాకరించారు. వ్యక్తిగత ఆస్తిని నిరాకరించారు. స్వేచ్ఛను నిరాకరించారు. హక్కులను కాల రాశారు. స్త్రీ పురుషుల సమానత్వం పోయి పురుషాధిక్యత వచ్చింది. చాతుర్వన్న వ్యవస్థలో బ్రాహ్మణులు, క్షత్రియులు,వైశ్యులు, శూద్రులు గా విభజించబడ్డారు. చాతుర్వన్న నిచ్చెన మెట్ల వ్యవస్థలో ఒకరి కంటే ఒకరు తక్కువ. పై నాలుగు వర్ణాలలో స్త్రీ మరింత తక్కువ. ఈ క్రమంలో భూస్వామ్య వ్యవస్థ నుండి అర్థ భూస్వామ్య అర్థ పెట్టుబడి దారి వ్యవస్థలోకి మారుతూ వచ్చింది. పెట్టుబడిదారీ యొక్క ముఖ్య లక్షణం సమాజంలోని ప్రతిదీ పెట్టుబడితో ముడిపడి సరుకుగా మరీ లాభాపేక్షతో విలువలకు తిలోదకాలు ఇస్తుంది. నేటి ప్రాపంచికరణలో భాగంగా నేటి సమాజంలో అత్యంత విలాసవంతమైన వస్తువుగా స్త్రీ ని మార్చి వేశారు.



## టాస్క్ ఫోర్స్ పోలీసులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు:మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** మే15:నారాయణపేట జిల్లా మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాల్ చెడు వాగునుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ను కొత్తపల్లి శివారులో ఆపి తనిఖీ చేయగా టిప్పర్ డ్రైవర్ ఎండి షరీఫ్ ఆపకుండా ముందుకు వెళ్ళి టిప్పర్ను రోడ్డు ప్రక్కల దించి ఇసుకను అన్లోడ్ చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొనగా టిప్పర్ ఓనర్ యండి. మహబూబ్ బాషా, కొడుకు ఖాదర్ లు వెంటనే వచ్చి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముగ్గురు బూతు మాటలు తిడుతూ దాడి చేయగా టాస్కోర్స్ పోలీసులు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా టిప్పర్ ను వారి ముగ్గురిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విధి నిర్వహణ ఉన్న పోలీస్ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించి మరియు దాడి చేసిన ముగ్గురు వ్యక్తుల పైన కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## మైనారిటీ పాఠశాల,కళాశాలలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్

**నాగర్ కర్నూల్, మే 15 ప్రజా జ్యోతి :** జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కుమార్ తెలిపారు.గురువారం ఐడిఓసి కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5,6,7,8 తరగతులు,ఇంటర్ మొదటి ఏడాదిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని అర్హత ఉన్న అభ్యర్థుల నుండి TGMREIS% %thmreistelangana.cgg. gov. In ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశాల వివరాలు దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు 8919093468, 7995057971, 7331170384, 7995057922, 7331170833 నెంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ గోపాల్ నాయక్ మరియు జిల్లా %=ాజ% కిరణ్మయి మరియు మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్స్ అందరూ పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే15:** ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు సమర్థవంతంగా పనిచేసి.. అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు సూచించారు. ఓ వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు అవసరమైన పనులను కొనసాగించి బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగడం ద్వారా ఏ ప్రాంతమైన, జిల్లా, రాష్ట్రమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా పర్యటనకు తొలిసారిగా వచ్చిన సీ.ఎస్. ఇక్కడి కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. సమీక్షలో సీ ఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో నెలకు 6 వేల కోట్ల ఖర్చు అయ్యేదని, ఇప్పుడా ఖర్చు 23 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. జిల్లాలు పెరిగాయని, ప్రజల అంచనాలు కూడా పెరిగాయని, అన్నింటిని బ్యాలెన్స్ చేయాలన్నారు. నారాయణ పేట జిల్లా చివర్లో వచ్చిందని, సీఎం జిల్లా కావడం కలిసి వస్తుందని, చేసింది బాగుందని, చేయాల్సింది చాలా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా అభివృద్ధి కంటికి కనబడాలి అన్నారు. 3.50 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 3.50 లక్షల మంది అంటే జనాభాలో ఒక శాతమే ప్రభుత్వ అధికారులం ఉన్నామని, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. చిన్న జిల్లా కావడం, అందులో సీఎం జిల్లాగా ఉండటంతో అభివృద్ధి పనులు వేగవంతం చేసే అవకాశం ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ఎంతో సులభ తరమైనది.రాష్ట్రంలో ఎంపిక చేసిన నాలుగు పైలెట్ మండలాలలో జిల్లాలోని మద్దూరు మండలం కూడా ఒకటి. ఈ పైలెట్ మండలంలో భూ సమస్యలకు చూపించిన పరిష్కారం అన్ని మండలాలకు వర్తిస్తుందని, ఇక్కడ నేర్చుకున్న పాఠాలే రాష్ట్రమంతా అమలు చేస్తారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే పరిష్కారం కానిది అని నిర్ధారించి తిరస్కరించాలని సీ ఎస్ సూచించారు. రైతుల నుంచి ఎలాంటి నిరాశ ఎదురు కావొద్దని,చట్టం ప్రకారం ఏది చేస్తారో, ఏది చేయరో రైతులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. చట్టాన్ని జాగ్రత్తగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. నిధుల సమస్య ఏమీ లేదని, అనర్హులను ఎంపిక చేయవద్దన్నారు. (ఐ డీ ఓ సీ) జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణ ప్రక్రియ ను వేగిరం చేయాలన్నారు. ఆ పథకం ద్వారా మక్తల్, నారాయణ పేట, కొడంగల్ నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. జిల్లాలో రబీ, ఖరీఫ్ వరి సాగు వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వరితో పాటు జిల్లాలో తిన దగిన నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ సీ ఎస్ కు తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని డీ ఇ ఓ గోవిందరాజులు తెలపగా సీ ఎస్ స్పందిస్తూ ఇంకా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ మంచి కార్యక్రమం అని కానీ విన్నది పిల్లలకు అర్థం అవుతుందో లేదో తెలుసుకోవాలన్నారు. అవసరమైతే పిల్లల ఇంటికి వెళ్ళి వారి విద్యా నైపుణ్యాన్ని పరిశీలించాలన్నారు. చదవడానికి నేర్చుకోవాలని, నేర్చుకోవడానికి చదవాలని ఆయన వ్యాఖ్యానించారు. దిల్లీ, రాజస్తాన్ పాఠశాలలో విద్యా బోధనను పరిశీలిస్తే మనం ఏంచేయాలో తెలుస్తుందన్నారు. పిల్లలు ఏ స్థాయిలో ఉంటే ఆ స్థాయి లో పాఠాలు చెప్పాలని ఆయన తెలిపారు. కడ అభివృద్ధి పనులపై శాఖల వారీగా చర్చించి వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఇంకా సమీక్షలో సన్న బియ్యం పథకం, రాజు యువ వికాసం, ప్రజారోగ్యం, మిషన్ భగీరథ, టి జీ ఈ డబ్ల్యూ ఐ డి సి, పోలీసు శాఖ ల ప్రగతి పనుల పురోగతికి సీ ఎస్ సలహాలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు ఆయా శాఖల నివేదికలతో కూడిన వివరాలను సీ ఎస్ కు పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా అధికారులు వివరించారు.

# విద్యార్థుల నమోదు పెంపుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**నాగర్ కర్నూల్, మే 15 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మీరాజుల్లా ఖాన్,నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ లు అన్నారు.జిల్లా స్థాయిలో ఆంగ్ల,ఉర్దూ ఉపాధ్యాయులకు బిజినపల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో జరుగుతున్న వృక్షంతర శిక్షణ కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా డైట్ కళాశాల ప్రిన్సిపల్ మిరా జూల్లా ఖాన్ మాట్లాడుతు ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా,ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్నా నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి ప్రత్యామ్నాయం లేదన్నారు.నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా శిక్షణా కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని,వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం,మౌలిక భాష,గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం,పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశా ఎట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని,దీనిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడు తూపాఠశాలల్లో - మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది: మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయులు సర్వశక్తిమంతులని వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు కృషి చేయాలని శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని,విధ్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య,కోఆర్డినేటర్ బరపట వెంకటయ్య, మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్,జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,మండల విద్యాధికారి, రిసోర్స్ పర్సన్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## 72వ మిస్ వరల్డ్ ప్రపంచ సుందరిమణులకు పిల్లలమర్రి మహావృక్షం సందర్శనం

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 15:** 72వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో ఈ నెల 10వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో, రేపు 16వ తేదీ శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు వివిధ దేశాలకు చెందిన 22 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పిల్లలమర్రి మహావృక్షాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్శన సందర్భంగా వారు మొదటగా పిల్లలమర్రి ప్రాంగణంలోని శ్రీ రాజా రాజేశ్వరి ఆలయాన్ని,అనంతరం జిల్లా మ్యూజియం, చివరిగా పిల్లలమర్రి మహావృక్షాన్ని దర్శించనున్నారు. కంటెస్టెంట్లు సందర్శించే ప్రదేశాలను ముందుగానే జిల్లా ఎస్పీ డి. జానకి పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించి, భద్రతా పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అనంతరం బృందావన్ గార్డెన్ నందు బందోబస్త్ నిమిత్తం వచ్చిన 980 పోలీసు సిబ్బందికి బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యంతో బందోబస్తు నిర్వహించాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, రాకపోకలకి ఆటంకం లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని ఆమె తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమం జిల్లాలో జరగడం గర్వకారణం. సుందరీమణుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ శాంతియుతంగా ఆహ్లాదకరంగా కార్యక్రమం జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు అందరూ సహకరించాలి అని తెలిపారు. ఈ సందర్శన ద్వారా పిల్లలమర్రి ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు లభించనుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తా

**........నూతన అధ్యక్షుడు మచ్చ అంజన్న**

**నర్వ మే 15 ప్రజా జ్యోతి :** వాల్మీకుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని ఎల్లంపల్లి గ్రామ వాల్మీకి సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు మచ్చ అంజన్న అన్నారు.నర్వ మండల పరిధిలోని ఎల్లంపల్లిలో వాల్మీకి సంఘం నూతన గ్రామ కమిటీని ఆ సంఘం నర్వ మండలం అధ్యక్షులు కావలి అయ్యన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎల్లంపల్లి గ్రామంలో వాల్మీకి సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు గా ఉంద్యాల కథలప్ప,ఉపాధ్యక్షులు గా చిన్న ఆంజనేయులు,సాలె ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి గా పెద్ద అంజన్న,కార్యదర్శి గా ఉంద్యాల శీను,ప్రచార కార్యదర్శిగా జల్లు సుదర్శన్,కోశాధికారిగా నత్తి గోవిందు, కార్యవర్గ సభ్యులు గా పెద్ద కిష్టన్న,దొబ్బలి కృష్ణ,అంజప్ప, ఉంద్యాల గోవిందు,ఆనంద్,జల్లు మధు,పిట్టల చంద్రప్ప, అప్పంపల్లి ఆనంద్,నత్తి రవి,ఉంద్యాల కురుమన్న, అప్పంపల్లి రాజు తదితరులను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహులు,జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల నీరాజ్,మండల ఉపాధ్యక్షులు కల్వాల శ్రీనివాసులు,బోయపాటి నరసింహ, తిమ్మక్కల చిన్న అయ్యన్న నర్వ బోయ కావలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మే15:** వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం ఆయన నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చారు. ముందుగా నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించగా.. కళాశాల వద్ద సీ.ఎస్ రామకృష్ణారావుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. తర్వాత పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. జిల్లాలో రెండు పెద్ద నదులు కృష్ణా, తుంగభద్ర ఉన్నాయని, జిల్లాకు వెనుక బడిన జిల్లాగా పేరు ఉండేదని చెప్పారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ముందున్నారన్నారు. చివరగా ఏర్పడిన జిల్లా కాబట్టి సమస్యలు ఉంటాయని కానీ వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. ఇంత చక్కటి మెడికల్ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల నుంచి సుశిక్షితులైన వైద్యులుగా తయారై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించినప్పుడే వృత్తి కి న్యాయం చేసిన వాళ్లం అవుతాం అన్నారు. 34 ఎకరాలలో ఉన్న మెడికల్ కళాశాలలో నర్సింగ్, ఎం సి హెచ్, హాస్టల్స్ నిర్మాణం తర్వాత ఇదో మెడికల్ సిటీగా మారుతుందని చెప్పారు. ఈ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఎక్కడికి వెళ్ళి పని చేసినా నారాయణ పేట మెడికల్ కళాశాలలో చదువుకున్నాం అని గర్వంగా చెప్పుకునే విధంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం సీ ఎస్ రామకృష్ణారావు కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. నర్సింగ్ కళాశాల, ఎంసిఎచ్ నిర్మాణాల ను త్వరగా ప్రారంభించాలని టి జి ఎం ఎస్ ఐ డి సి అధికారులను ఆదేశించారు. వాటితో పాటు సిసి రోడ్లు, పార్కింగ్, మార్చురీ, పరికరాలు, ఇతర అదనపు భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ మెడికల్ కళాశాల డెమోగ్రఫీని ప్రజెంట్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టీజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ. దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు మెడికల్ కళాశాల సందర్శన అనంతరం సింగారం మలుపు దారి వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను పరిశీలించారు. పంప్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది తో మాట్లాడారు. ఎక్కడ శిక్షణ తీసుకున్నారని, పంపులో రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తారని అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ పంప్ లో ఫైర్ సేఫ్టీ ఉందా అని అడిగారు. పంప్ నిర్వహణకు అవసరమైన నిబంధనలు అన్ని పాటించాలని సూచించారు. రోజుకు ఎన్ని లీటర్ల పెట్రోల్ డీజిల్ విక్రయం జరుగుతుందని ప్రశ్నించారు. పెట్రోల్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనీ, ఎన్ని రోజులకు పెట్రోల్ వాహనం వస్తుందని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళను అడగగా రోజుకు 5 వేల లీటర్ల విక్రయం జరుగుతుందని, హైదరాబాద్ నుంచి మూడు రోజులకు ఒకసారి పెట్రోల్ వాహనం వస్తుందని ఆమె సీ ఎస్ కు తెలిపారు. పంపు ద్వారా నెలకు ఎంత ఆదాయం వస్తుందో డీఆర్డీఓ మొగులప్ప సీ ఎస్ కు వివరించారు.

## సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చిందం శశికాంత్ జన్మదిన వేడుకలు

**రాయపోల్ మే15 ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిందం శశికాంత్ జన్మదిన వేడుకలను దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దౌల్తాబాద్, రాయపోల్ మండలాలలో సింధం శశికాంత్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయపాల్ రెడ్డి, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు లాలు, రాయపోల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్ ముదిరాజ్, దౌల్తాబాద్ మండల ఉప అధ్యక్షుడు మద్దెల స్వామి, దౌల్తాబాద్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పంచమి వినోద్, అనిల్ గౌడ్ యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా సెక్రెటరీ, లింగారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి స్వామి, ఈ.స్వామి, తుడుం ఇంద్రకరణ్, వీరారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు పాపని ఆంజనేయులు, బి.దుర్గ ప్రసాద్, యం.స్వామి, తుడం నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు కాకుండా పక్కదారి పడుతున్న ఇందిరమ్మ ఇండ్లు

**కాంగ్రెస్ నేతలకే ఇందిరమ్మ ఇండ్లు అంటున్న కాంగ్రెస్ బడా నేతలు**

**బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా యువ నాయకులు విక్కీ నాయక్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి):** మే 15 వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని బి.ఆర్.ఎస్ పార్టీ సోషల్ మీడియా యువ నాయకులు విక్కీనాయక్ ప్రజలను మోసగిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కష్టాలను చూసి.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తోందని చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకుడు విక్కీ నాయక్ ప్రెస్ మీట్ ద్వారా కాంగ్రెస్ నాయకులను విమర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అర్హులైన పేదలకు ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలకే ఇస్తామంటూ అర్హులైన పేద కుటుంబాలకు చెందిన లబ్దిదారులను మోసం చేస్తున్నారని అన్నారు.అధికారులు కూడా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా పేర్లను సిఫార్సు చేస్తు,కాంగ్రెస్ పార్టీ నేతలు ఎవరు చెప్తే వారి అనుచరులకే ఇదివరకే ఇండ్లు ఉన్న లబ్దిదారులను పథకానికి అర్హులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు.అర్హులకు అన్యాయం చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను గుర్తించకుండా...అన్యాయానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని అన్నారు.అధికారులైన గ్రామపంచాయతీలలో గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారికి సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఇందులో ఏదైనా అవకతవకలకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ నుంచి ఆందోళనలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులను హెచ్చరించారు.

## బాధితులకు మొబైల్ ఫోన్లు అందజేత







**యాలాల్ మే 5 ప్రజా జ్యోతి :** సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా బాధితులకు గురువారం రికవరీ చేసిన మొబైల్ ఫోన్లో ఎస్ హెచ్ ఓ గిరి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే %జఙు×=% పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే %జఙు×=% పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు.పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని తెలిపారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అట్టి మొబైల్ ను ట్రేస్ చేయగలమని అన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి





**నాగర్ కర్నూల్, మే 15 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర సౌరగిరి జల వికాస పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 18న రానున్న నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నట్లు అందుకు అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్,సాంస్కృతిక,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.గురువారం సభకు సంబంధించి ఏర్పాట్లను శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ,కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రారంభించనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిర సౌరగిరి జలవికాస పథకం ప్రారంభానికి ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వయంత్రాంగం పూర్తి స్థాయిలో ప్రత్యేక భద్రత కల్పిస్తూ చేస్తోందన్నారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారుల బృందం ప్రణాళిక ప్రకారం సమన్వయంతో తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిర సౌర గిరి జల వికాస పథకం ద్వారా గిరిజనుల సమగ్ర అభివృద్ధికి, గిరిజనుల భూముల అభివృద్ధికి,సాగునీటి సదుపాయాలను కల్పించడంతో పాటు వారి జీవనోపాధి మెరుగై ఉన్నత స్థాయికి ఎదిగేలా రూ.12,600 కోట్ల వ్యయంతో పథకాన్ని ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలిపారు.దీనిలో మొత్తం 6 లక్షల ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూములు ఈ పథకానికి ఎంపిక కావడం వల్ల 2.10 లక్షల మంది గిరిజన రైతులు లబ్దిపొందుతారని ఇది ఎంతో సంతోషకరమన్నారు.కలెక్టర్ బాదావత్ మాట్లాడుతూ గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకంకు సంబంధించి సభావేదిక,తదితర పనులను పకడ్బందీగా పూర్తి చేస్తున్నామని.ఈ విషయంలో జిల్లా యంత్రాంగం ప్రణాళికబద్ధంగా సమన్వయంతో వారికి అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తున్నారని తాను సైతం ఎప్పటికప్పుడు పనులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రానున్న సందర్భంగా హెలీపాడ్,ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు సంబంధించిన పార్కింగ్కు సంబంధించి అధికారులకు కలెక్టర్ సూచనలు, సలహాలు చేయడంతో పాటు స్వయంగా పర్యవేక్షించి ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు.ఈ ప్రాంతంలో మొక్కలను నాటడంతో పాటు బోరుబావులు,సౌర విద్యుత్తుతో బోరుబావుల పంపులను అవి అందించే నీటి సామర్థ్యాన్ని కలెక్టర్ సంతోష్ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని,అధికారులకు అప్పగించిన పనులను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదనీ, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లా అటవీ అధికారి రోహిత్ గోపిడి,డీటీడీఓ అధికారి ఫిరంగి పంచాయతీ అధికారి రాంమోహన్,డీఆర్డీవో పీడీ చిన్న ఓబులేసు,అచ్చంపేట ఆర్డీవో మాధవి, ఉద్యానవన శాఖ అధికారులు వెంకటేశం,జగన్, ఆర్డబ్ల్యుఎస్ అధికారిణి హేమలత,సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వెరిఫికేషన్ వేగంగా జరగాలి



**మే 15 ప్రజా జ్యోతి:** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రాజీవ్ యువ వికాసం పథకం కు సంబందించిన లబ్దిదారుల డెస్క్ వెరిఫికేషన్ , ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ పై బ్యాంకర్స్, హౌసింగ్ అధికారులు,ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో, అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ,ఎస్సి, మైనారిటీ,ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈ డి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు.యూనిట్ ల వారీగా ఉన్న లక్ష్యం కి సంబందించి వచ్చిన దరఖాస్తు లలోఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు ఇంకా ఎంత మందివి చేయాలి డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తు లలో ఎంత మందిని అర్హులుగా గుర్తించారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని,ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి సేవలను అందించాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల అర్హుల తుది జాబితాను నియోజక వర్గ శాసన సభ్యుల అనుమతితో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇందిరమ్మ ఇళ్లను కేటాయించవద్దని,అనర్హులకు ఇల్లు మంజూరైన ఎడల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం గా పూర్తి చేసి అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలితాలు పూర్తిగా అందాలని, ఎటువంటి అదనపు భారం లేకుండా పథకం యొక్క ప్రయోజనాలు వారికి చేరాలని జిల్లా కలెక్టర్ వివరించినారు.

## కాంగ్రెస్ నాయకులకు కాదు.నిజమైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

- ప్రతి గ్రామంలో సర్వే చేయాలి,
- వెరిఫికేషన్ లిస్టులో 80 శాతం కాంగ్రెస్ నాయకుల పేర్లు.
- గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల హవా,
- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్,




**ధారూర్ మే 15(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించండని నిజంగా ఇల్లు లేని పేదవాళ్లను గుర్తించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరు పేదలకు,ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లలో ఇంటి అద్దెకు ఉంటున్న వారికి ఒకే ఇంటిలో ఉమ్మడిగా ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి అన్నారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అనేక మంది పేదలు అనేక సంవత్సరాలు నుండి ఇండ్ల నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని అనేక మందికి ఆర్థికంగా సహాయం లేకపోవడంతో ఇండ్ల నిర్మాణం చేసుకోలేక పోతున్నారని అన్నారు. నిరుపేదలకు ఇల్లు కేటాయించ చకుండా కాంగ్రెస్ లీడర్లకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఏమిటని ఇందిరమ్మ ఇండ్లు వెరిఫికేషన్ లిస్టులో నిరుపేదలకు కాకుండా 80శాతంకు పైగా అనర్హులకు కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నాయని మండిపడ్డారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కరణం ప్రహ్లాద రావు

**కుల్కచర్ల మండలం మే 15 ప్రజాజ్యోతి :** కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ బిజెపి సీనియర్ నాయకులు కరణం వారిని ఘనంగా సన్మానించారు ఈ కమిటీ యొక్క మండల నూతన అధ్యక్షులుగా పాండు ప్రధాన కార్యదర్శి చందు ఉపాధ్యక్షుడిగా రమేష్ కోశాధికారిగా గణేష్ కార్యదర్శిగా పగిడాల నరసింహులు అరవింద్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి దిశా కమిటీ మెంబర్ జానకి రామ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ బిజెపి నాయకులు చంద్రలింగం బీజేపీ ప్రధాన కార్యదర్శి పోమల్ల నరేష్ స్థానికని జర్నలిస్టులు కేశవులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## సాయంచేయడంలో త్రిషమ్మ మరో అడుగు..



**ఆందోలు, (ప్రజా జ్యోతి):** సాయం చేయడంలో తన మార్క్ ని కొనసాగిస్తూ కార్యకర్తల కుటుంబాలు అనారోగ్యంతో ఉన్నా.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా.. వారికి సాయం చేస్తూ తన మంచి మనసును చాటుకుంటూ సేవలో మరో అడుగు వేసారు. ఆందోల్ నియోజక వర్గంలోని టేక్మాల్ మండలం కుసంగి గ్రామానికి చెందిన ప్రమీల కూతురు రాజేశ్వరి శారీరక వైకల్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన త్రిషమ్మ రాజానరసింహ ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించి వారి యొక్క సేవాభావం చాటుకున్నారు. ప్రమీల కుటుంబ సభ్యులతో ఫోను ద్వారా మాట్లాడి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. మనోధైర్యానికి మించిన మందులేదని, ధైర్యంగా ఉండాలని మరేదైనా ఇబ్బంది ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు తమ నాయకురాలి సేవా బావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిబిపేట్ లో విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**కల్హేర్ మే 15(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామ శివారులో గురువారం నాడు విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి ఆవు గ్రామ శివారులోని వ్యవసాయ పోలాల్లో మేత మేస్తూ ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ ను తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో ఆయనకు సుమారు రూ.70 వేల నష్టం జరిగిందని తెలిపారు. సదరు రైతును ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతు వాపోయాడు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**యలాల్ మే 15 ప్రజా జ్యోతి :** వానాకాలం పంటల సీజన్ కు రైతులకు అవసరమైన ముఖ్యమైన యాజమాన్య చర్యలను వివరించే గొప్ప కార్యక్రమమే రైతు ముందు ఇంట్లో శాస్త్రవేత్తలని పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల వ్యవసాయ అధికారి శ్వేత, వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిమళ, శేఖర్ లతో కలిసి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... అనుసందానంగా రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రైతులతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా ఆరు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అవసరానికి మించి యూరియా వాడుతున్నారని, దాని వాడకం తగ్గించాలని పేర్కొన్నారు. యూరియా వాడడం వల్ల లాభాలు, నష్టాలు వివరించామన్నారు.ఇటీవల కాలంలో అధిక దిగుబడుల కోసం రైతుల అవసరానికి మించి రసాయనానాలు వాడుతున్నారని, దాని ప్రభావం వాతావరణం, రైతుల ఆరోగ్యం పడుతుందన్నారు. అదే కాకుండా పెట్టుపడుల వ్యయం కూడా పెరుగుతుంది వివరించారు.రైతులు విత్తనాలు, పురుగుల



మందులు, ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తీసుకోవాలన్నారు. తీసుకున్న దాన్ని సాగు అయిపోయేంతవరకు భద్రపరుచుకోవాలని సూచించారు.వరి సాగుకున నీటిని ఎక్కువగా వాడకూడదని, రెండు, మూడు రోజులకు ఒకసారి పొలంలో నీరు తడి ఉంటే సరిపోతుందని అన్నారు.పంట పొలాల్లో పంట మార్పిడి చేయడం బాగుంటుందని చెప్పారు. రాష్ట్రంలో 95% వరి, పత్తి పంటలు సాగు చేస్తున్నారని గణనీయంగా పప్పు దినుసుల దిగుబడి తగ్గిపోయిందని, పంట మార్పిడి వల్ల రైతులకు ఆదాయం కాకుండా నేల పాడవకుండా ఆరోగ్యంగా సాగు అవుతుందని అన్నారు.

## గజ వాహనంపై ఊరేగిన వేణుగోపాలుడు

వర్గల్ వేణుగోపాల స్వామి సన్నిధిలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి గజవాహన సేవపై వర్గల్ పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలు భాగంగా విశేష అర్చనలతోపాటు సుదర్శన అవనము బలి కారణము వంటి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు.



## చాకరిమెట్ల దేవస్థానం లో టెంకాయలు,పూజ సామాగ్రి వేలం పాటకు ఆహ్వానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 15:** శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో టెంకాయలు,పూజ సామాగ్రి వేలం పాట నిర్వహిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ,ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్యనిర్వకధికారి సార శ్రీనివాస్ తెలిపారు, శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామ శివారులో గల అభయారణ్యంలో స్వయంభూగా వెలిసిన శ్రీ సహకారం ఆంజనేయస్వామి దేవస్థానం లో ప్రతి ఏటా నిర్వహించే వేలం పాటను 2025-2026 సంవత్సరానికి గాను ఈనెల 20వ తారీకు,ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు,వేలం పాటలో పాల్గొనాలి అనుకున్నవారు,ఒక పాస్ ఫోటో,ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్,రెండు బ్యాంక్ చెక్కులు,వంద రూపాయల బాండ్ పేపర్, లతోపాటు శ్రీ సహకారాంజనేయ స్వామి దేవస్థానం పై లక్ష రూపాయల డిపాజిట్ డిడి,లేదా నగదు రూపంలో తీసుకొని వేలంపాటకు గంట ముందు దేవస్థానం వద్దకు రావాల్సిందిగా దేవాదాయ ధర్మదాయ శాఖ,ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,కార్యనిర్వాహక అధికారి సారా శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో తెలియజేశారు,